## స్నేహితుల దినోత్సవం రోజున... స్నేహితుని కూతురు పెళ్లి వేడుక మధుర క్షణాల సందడి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్ 3):** బాలనగర్ మండలం చిన్న రేవల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమృత్ నాయక్ కుమార్తె వివాహ వేడుకలు షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు స్నేహితులు హాజరయ్యారు.వేడుకల్లో షాద్ నగర్ పట్టణానికి చెందిన డి. లింగం యాదవ్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ సాయి, మోహన్ నాయక్, ప్రేమ్ నాయక్, శివరాజ్ తదితరులు పాల్గొని పెళ్లి దంపతులకు ఆశీర్వాదాలు తెలిపి, ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు."స్నేహితులు కలిసే ప్రతి సందర్భం పండుగే %-% అలాంటి రోజు స్నేహితుని ఇంట పెళ్లి వేడుక జరగడం అనేది జీవితంలో మరపురాని మధురపు జ్ఞాపకం" అని ఈ సందర్భంగా పలువురు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## గాయాన్ని తక్కువ నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్ 3):** ప్రమాదంలో జరిగిన చిన్న గాయాన్నీ నిర్లక్ష్యం చేయకూడదని, అప్పట్లో చిన్నదిగా అనిపించిన గాయం కూడా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు.గతంలో జరిగిన గాయం కారణంగా బుజం నొప్పితో బాధపడుతున్న రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఇటీవల వైద్య చికిత్స పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వయంగా షాద్ నగర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చిన్న గాయమే కదా అని నిర్లక్ష్యం చేస్తే, అది ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. ప్రతి ఒక్కరూ గాయాలపై అప్రమత్తంగా ఉండాలి. వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలి," అని సూచించారు.ఈ పరామర్శలో మాజీ కౌన్సిలర్ మాధురి నందకిశోర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.